# భారత సైన్యం పోరాటం అద్భుతం : హరీశ్‌రావు




**సిద్దిపేట, మే 10 సిరిన్యూస్‌:**
పాకిస్తాన్‌లో ఉగ్రవాదులను ఏరి వేయడానికి భారత సైన్యం అద్భుతంగా పోరాటం చేస్తోంది అని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు ప్రశంసించారు. పహల్గాంలో అమాయకులైన 26 మంది పర్యాటకులను ఉగ్రవాదులు కాల్చి చంపడం కలిచివేసిందన్నారు. సిద్దిపేటలో శ్రీశ్రీశ్రీ దుర్గా ప్రసాద్ స్వామి వారి ఆధ్వర్యంలో శ్రీ సంతోషి మాత దేవాలయంలో 108 హోమ కుండాలతో హనుమాన్ యజ్ఞం నిర్వహించారు. ఈ యజ్ఞంలో హరీశ్‌రావు పాల్గొని ప్రసంగించారు. సిద్దిపేట : పాకిస్తాన్‌లో ఉగ్రవాదులను ఏరి వేయడానికి భారత సైన్యం అద్భుతంగా పోరాటం చేస్తోంది అని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు ప్రశంసించారు. పహల్గాంలో అమాయకులైన 26 మంది పర్యాటకులను ఉగ్రవాదులు కాల్చి చంపడం కలిచివేసిందన్నారు. సిద్దిపేటలో శ్రీశ్రీశ్రీ దుర్గా ప్రసాద్ స్వామి వారి ఆధ్వర్యంలో శ్రీ సంతోషి మాత దేవాలయంలో 108 హోమ కుండాలతో హనుమాన్ యజ్ఞం నిర్వహించారు. ఈ యజ్ఞంలో హరీశ్‌రావు పాల్గొని ప్రసంగించారు. ముఖ్యంగా యువతను భక్తి మార్గంలో నడిపించడానికి, సక్రమంగా క్రమశిక్షణతో నడిచేందుకు ఈ హనుమాన్ దీక్ష ఉపయోగపడుతోంది. కొంతమంది యువత దీక్ష పట్టిన సమయంలో మండుతున్న ఎండలో చెప్పులు లేకుండా తిరుగుతుంటారు.వారు భక్తి భావాన్ని పెంపొందిస్తున్నారు. ప్రజలు చెడు మార్గాన్ని అనుసరించకుండా, మంచి మార్గంలో వెళ్లడానికి ఇలాంటి వారు స్ఫూర్తిగా నిలుస్తారు. కష్టాన్ని నమ్ముకుని జీవితంలో పైకి రావాలి అని హరీశ్‌రావు అన్నారు.

# కార్గిల్ యుద్ధంలో బుల్లెట్ గాయమైంది: రిటైర్డ్ సైనికుడు సిద్దిపేట ఎల్లం

**చేగుంట, మే 10 సిరిన్యూస్‌:**
మెదక్ జిల్లా నిజాంపేట మం డలం తిప్పన్నగుల్లకు చెందిన రిటైర్డ్ సైనికుడు సిద్దిపేట ఎల్లం దేశం కోసం ప్రాణాలను లెక్క చేయలేదు. ఆయన కార్గిల్ యుద్ధంలో పా ల్గొని ఎడమ కాలికి బుల్లెట్ దిగడంతో గాయపడ్డారు. 1997 నుంచి 2017 వరకు ఆర్మీలో పనిచేసి రిటైర్డ్ అయ్యారు. ప్రస్తుతం మెదక్ జిల్లా చేగుంట మండలంలో ఎక్స్ సర్వీస్‌మెన్ కోటాలో పంచాయతీ కార్యదర్శిగా పనిచేస్తున్నారు. ఎల్లం ప్రస్తుతం చేగుంటలో నివసిస్తున్నారు.తిప్పనగుల్లకు చెందిన సిద్దిపేట రాజమ్మ-రాజయ్యల రెండో సంతానమైన ఎల్లం, చిన్నతనం నుంచి ఆర్మీలో చేరి దేశసేవ చేయాలనే సంకల్పం ఉండేది.1వ తరగతి నుంచి 7వ తరగతి వరకు నార్లపూర్‌లో, 7నుంచి 10 వరకు నిజాంపేట ప్రభుత్వ పాఠశాలలో, ఇంటర్ రెండో సంవత్సరం వరకు రామాయంపేట ప్రభుత్వ కళాశాలలో చదివారు. ఇంటర్ చదివే సమయంలో సిపాయిగా భారత ఆర్మీలో చేరి హైదరాబాద్ గోల్కొండలో శిక్షణ పూర్తి చేసుకున్నారు.

ఆ తరువాత 1998 నుంచి 2001 వరకు జమ్మకశ్మీర్‌లోని నవ్‌గావ్ సెక్టార్‌లో పనిచేశారు.1998 డిసెంబర్‌లో కార్గిల్ యుద్ధం సమయంలో సిఫాయిగా పనిచేశారు. ఆ యుద్ధంలో ఆయన ఎడమ కాలికి బుల్లెట్ గాయమైంది. 2003 నుంచి 2006 వరకు జమ్ముకశ్మీర్‌లోని రాజోరి సెక్టార్‌లో, 2006 నుంచి 2009 వరకు పంజాబ్‌లోని పఠాన్‌పూర్‌లో, 2009 నుంచి 2011 వరకు జమ్ముకశ్మీర్‌లోని కార్గిల్ సెక్టార్‌లో, 2011 నుంచి 2013 మహారాష్టలోని నాసిక్‌లో జవాన్లకు గన్నుల తోప్‌కాన్‌పై



శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. 2013 నుంచి 2017 వరకు అరు ణాచల ప్రదేశ్‌లో చైనా బార్డర్‌లో పనిచేశారు. 2017లో రిటైర్డ్ అయినట్లు ఎల్లం తెలిపారు.యుద్ధానికి రమ్మంటే ఇప్పుడైనా పాల్గొంటా. దేశ రక్షణే నాకు ముఖ్యం.శత్రు దేశమైన పాకిస్థాన్‌ను ఎలా ఎదుర్కోవాలే భారత సైన్యానికి బాగా తెలుసు. ఉగ్రవాదులను మొదటి నుంచి పెంచి పోషిస్తున్నది పాక్. పాక్‌లోఉగ్రవాదులకు శిక్షణ ఇచ్చి మన దేశంలోకి పంపుతారు. మన సరిహద్దుల చుట్టూ కంచె ఉంటుంది.కొన్ని చోట్ల గుట్టలుగా ఉన్న చోటు నుంచి జమ్ముకశ్మీర్ వంటి ప్రాంతాల నుంచి ఉగ్రమూకలు చొరబడతాయి.

# జవాన్ మురళి నాయక్ సాహసం వృథా పోదు: మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు

**సిద్దిపేట, మే 10 సిరి న్యూస్‌:**
దేశ ప్రజలంతా ఐక్యంగా ఉండి, జవాన్ల కుటుంబాలకు అండగా నిలబడాలని మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు పిలుపునిచ్చారు. సిద్దిపేట క్యాంపు కార్యాలయంలో భారత్ – పాకిస్తాన్ యుద్ధంలో వీరమరణం పొందిన జవాన్ మురళి నాయక్ చిత్రపటానికి మాజీ మంత్రి హరీష్ రావు ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. దేశ రక్షణ కోసం ప్రాణాలర్పించిన అమర జవాన్లకు ప్రతి ఒక్కరూ రుణపడి ఉంటారని అన్నారు. జవాన్ మురళి నాయక్ చేసిన పోరాటం, చూపిన సాహసం వృథా కాదని, భారతదేశం ఖచ్చితంగా గొప్ప విజయం సాధిస్తుందని హరీష్ రావు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు



# పుల్లూరులో కార్డెన్ సెర్చ్

**సిద్దిపేట, మే 10 సిరిన్యూస్‌:**



ప్రజలను నేరుగా కలిసి వారి సమస్యలు తెలుసుకోవడమే కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం ముఖ్య ఉద్దేశమని సిద్దిపేట రూరల్ సీఐ శ్రీనివాస్ తెలిపారు. ప్రజల రక్షణ, ప్రజలకు సెన్సాఫ్ సెక్యూరిటీ, భద్రతాభావం కలిగించడం కోసం ప్రోగ్రాం నిర్వహిస్తున్నామన్నారు. సీపీ అనురాధ ఆదేశాల మేరకు రూరల్ మండలం పుల్లూరు గ్రామంలో కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. గ్రామంలోని అనుమానాస్పద ప్రాంతాల్లో నార్కోటిక్స్ డాగ్స్‌తో తనిఖీలు చేశారు. ఎలాంటి పేపర్లు లేని 50మోటార్ సైకిల్స్, 10.70లీటర్ల మద్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. రక్షణ పరంగా తీసుకోవాల్సిన చర్యల గురించి సీఐ గ్రామ ప్రజలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గంజాయి, సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.నూతనచట్టాల గురించి ప్రతీ ఒక్కరు అవగాహన కలిగి ఉండాలన్నారు. ఎలాంటి పత్రాలు లేని వాహనాలు నడపొద్దని, నడిపేవారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. యువకులు హెల్మెట్ భారంగా కాకుండా బాధ్యతగా భావించి ధరించాలని సూచించారు. గంజాయి, సైబర్ నేరాలపై టోల్ ఫ్రీ నెంబర్లు 1930,లేదా డయల్100కు కాల్ చేయాల ని సూచించారు. అనంతరం కనువిప్పు కళాబృందం మూఢ నమ్మకాలు, సైబర్ నేరాలు, రోడ్డు ప్రమాదాలు, తదితర అంశాల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో రూరల్ ఎస్ఐ అపూర్వ రెడ్డి, రాజగోపాలపేట ఎస్ఐ ఆసిఫ్, చిన్నకోడూర్ ఎస్ఐ బాలకృష్ణ, దుబ్బాక ఎస్ఐ గంగరాజు, ఎస్ఐలు, ఏఎస్ఐలు, హెడ్ కానిస్టేబుళ్లు, సర్కిల్ పోలీస్, డాగ్స్ స్క్వాడ్ సిబ్బంది, పోలీస్ కళాబృందం సభ్యులు, జిల్లా సాంస్కృతిక సారథి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఓటమిని జీర్ణించుకోలేకే అనుచిత వ్యాఖ్యలు: జీడిపల్లి రాంరెడ్డి

**తొగుట, మే 10 సిరిన్యూస్‌:**
శాసనసభ ఎన్నికల్లో డిపాజిట్ కోల్పోయి, ఓటమిని జీర్ణించుకోలేకనే ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డిపై కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి విమర్శించారు. వెంకట్రావుపేటలో పార్టీ శ్రేణులతో కలిసి మాట్లాడుతూ చెరుకు శ్రీనివాస్ రెడ్డి వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. మిరుదొడ్డి పోలీస్ స్టేషన్‌లో ఏసీబీ దాడులలో హోమ్‌గార్డు పట్టుబడ్డ నేపథ్యంలో అనుమానాలున్నాయని, విచారణ చేయాలని ఎమ్మెల్యే డిమాండ్ చేశారని చెప్పారు. ఒక ఎమ్మెల్యేగా వ్యవస్థలో పొరపాటు జరిగితే ప్రశ్నించే హక్కు లేదా అని ఆయన నిలదీశారు.పోలీస్ వ్యవస్థ మీద మాకు అపార నమ్మకం ఉందని, కేసీఆర్ హయాంలోనే పోలీస్ స్టేషన్లకు నూతన వాహనాలు, మెయింటనెన్సు ఆర్థిక సహాయం, పోలీస్ రిక్రూట్‌మెంట్, జీత భత్యాలు పెంచడం లాంటి కార్యక్రమాలతో పాటు ఫ్రెండ్లీ పోలీస్ కార్యక్రమం ద్వారా వ్యవస్థలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చారని తెలిపారు. మద్యం సేవించి తరుచూ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని, యువకుల ప్రాణాలు గాలిలో కలిసిపోతున్నాయని, బెల్ట్ షాప్‌లు నియంత్రించాలని ఎమ్మెల్యే కోరితే నాటి, నేటి బెల్ట్ షాప్‌ల లెక్కల గురుంచి మాట్లాడటం విడ్డూరంగా ఉందని విమర్శించారు. తాము అధికారంలోకి వస్తే బెల్ట్ షాప్‌లు తొలగిస్తామని హామీ ఇవ్వలేదా అని ప్రశ్నించారు.ఎన్నికల్లో డబ్బుల పంపిణీ గురుంచి మాట్లాడటం చూస్తే దయ్యాలు వేదాలు వల్లించినట్లే ఉందన్నారు. ఎన్నికల్లో బోలెడు హామీలు ఇచ్చి అధికారంలోకి వొచ్చిన మీరు హామీలు నెరవేర్చడం గురుంచి మాట్లాడాలన్నారు. రుణమాఫీ పూర్తి కాలేదని, రైతు భరోసా అందలేదని, 6 గ్యారంటీలు అడ్రస్ లేవని, కళ్యాణ లక్ష్మిలో తులం బంగారం లేదని, పింఛన్ పెరగలేదని, కొత్త పెన్షన్ లేవని, యువకులకు ఉద్యోగాలు ఏమయ్యాయని ఆయన ప్రశ్నించారు. సమావేశంలో నాయకులు బండారు స్వామి గౌడ్, పాత్కుల బాలేష్, పిట్ల వెంకటేష్, ఎంగలి నరేందర్, సుతారి రాంబాబు, బెజ్జనమైన కృష్ణ తదితరులు ఉన్నారు.